# చచ్చిపోతే బాగుణ్ణు!

M. కృష్ణమూర్తి పట్నాయకులు

[యావత్ప్రపంచాన్ని సైతం పోషించే శక్తిగల మనదేశం— భారతదేశం— నేడు, మనల్నే— తనబిడ్డల్నే పోషించుకోనలేని దుర్బలత్వంలోపడి తన అసంఖ్యాకబిడ్డల్ని కాటకకరాళ పిశాచికి ఆహుతిగా చేస్తూంటే దీనదశలో పడిపోయింది. రత్నగర్భయైన యీ దేశం—సకలసస్యశోభితమైన యీ భూమి— నిత్యకల్యాణం పచ్చతోరణాలతో సదా కళకళలాడుతూంటే యీ హిందూరాజ్యం—అన్నపూర్ణమ్మకు నిలయమైన యీ పుణ్యఖండం— నేడెట్టి హీనస్థితిలో పడిపోయింది! ఈ కరువునుండి యింకా కొన్నాళ్లు యిలా నగ్నవృత్యమాడుతూ వున్నదంటే ప్రజానీకం మరి సహించలేదు. అతి విపాతి విషాదసంఘటనలు ఏర్పడుతవి. ఇక మన ప్రజాప్రభుత్వం యిలాటి పరిస్థితిని అతిత్వరలో సమూలంగా నిర్మూలించే శక్తిని ఆ సర్వేశ్వరుడు ప్రసాదించుగాక—

—రచయిత]

*

ఓ దమ్మిడండీ నాయనలారా!......ఓ దమ్మిడి!...'

అరచీ అరచీ చితికిపోయిన ఆ గొంతు మళ్లా ఎలాగో అరిచింది. ఘోరారణ్యంలో రెట్టించి రోదనం చేసినట్టే అదీనూ విఫలమయింది.

కోటానకోట్ల మేటిమానవులతో నిండిన మహానగరం, మహారణ్యానికన్నా అధ్వాన్నమవడం నేటికాలంలో విభ్రమాన్ని కలిగించే విషయం ఏమాత్రమూ కాదు. మహారణ్యమే మేలుఎంతో!

'ఆరిన ఆశాజ్యోతి శిథిలమైంది. ఇక వృథాయాసాలు ఎందుకు?'

కరతలామలకంగా ప్రపంచాన్ని చవిగొన్న మేటిఅనుభవం అలాఅంటే జీవచ్ఛవమైయున్న ఆ అనాథజీవి యింకనూ కొట్టుకుంది.

నిరుపేదలకీ జగతిలో ఠికాణాలేదు, నేటిభయానక వాతావరణంలో మరి...!

ఎముకలగూడైన ఆకారంపై ముడుతలుపడి, ఎండి, మాలిన్యమైన చర్మం కప్పబడి యుండటంవలన దుమ్ముల శ్వేత వర్ణం మాత్రం కనబడదు. లెక్కలపరిజ్ఞానం కాస్తావున్న చిన్నపిల్లాడు చక్కగ లెక్కించగలడు ఆ యెముకలు. భాగ్యరాశి! నోచిపుట్టని కారణాన యీ భూమిపై జీవన్మృత ప్రాయైనజీవి. బాధాపరంపరలకు నిధి. క్షణమైనా ఓపలేని జీవితాన్ని అంతవరకూ ఎలా నెట్టుకొచ్చిందో!

'అమ్మా ఆకలి! ఆఁ ఆఁ ఆఁ......, దుర్భరఆకలి జ్వాలలకుతాళలేక ఏడు

స్తూంటే పసిబిడ్డను ఏమీఅనలేక 'ఆహా!' అని నిట్టూర్చింది.

యాచనకని ఉంచిన పగిలిన మట్టి చిప్పశూన్యంతో ఎండి పక్కను పడియుంది. తోటిమానవులు ఓ దమ్మిడిస్తారేమో అనే ఆశతో ఎదుట పరిచిన చింకిగుడ్డ ధూళితో నిండిపోయింది. జగన్నాటకాన్ని చిత్రవిచిత్రంగ వైతక్కలాడించే జానెడుకడుపు వెన్నెముకకు అంటుకొని పోయింది. 'ఇంకా ఎంతకని నన్నిలా పీడిస్తావ్!' అనే రోషం తోకాబోలు ఊతక్కై ఉపయోగించుకొనే వెదుకక్క ... మార్గంలో దొర్లుతోంది.

ఏమికాలం? ఏమి ప్రపంచం?

భూమిని గడగడ వణికిస్తూ అనేక అట్టహాసాలతో, ట్రాంలు, మోటారులు, లారీలు, బస్సులు, బగ్గీలు, ఆవంతచోటుని వ్వక ఆదారి వెంబడి పోతున్నాయి. జనసంచారం ఏమాత్రక్కువలేదు.

లేనివాళ్లు లేకలేదు. కలవాళ్లు వుండి లేదు. అధికారులు చేతనైకూడా లేదు. ఎవ్వరూ సహాయతను చూపరు. ఇక దీన జనులకు దారి————?

నేటి భయంకర సంక్షోభ దినాలలో పేదనిరుపేదయై నేలగలుస్తే, ధనికుడు లక్ష





పయనీర్ వారి గగనవిజయం

మార్కెట్టులో విజయవంతంగా

Pioneer DRESSES

నాయకత్వం సంపాదించినవి

క్వాలిటీకి గ్యారంటీ.
ఎక్కువ కాలము మన్నును.
ధరలు సరసము

తయారు చేసినవారు:

ది పయనీర్ డ్రస్ మాన్యుఫ్యాక్చరింగ్ కో.,
[ప్రొప్రైటరు: ఎ. ఎస్. రామమూర్తి]
సేల్స్ డిపో: సరస్వతీ స్టోర్సు • 151, సౌత్ మాసివీధి, మధుర (S. I. Ry.)

పత్తై స్వర్గసౌఖ్యాల్ని రుచిచూస్తాడు. అధికారి బిత్రబిగుసుకొని పోతాడు. ఎవరికి వారే యమునాతీరే!!

భీకర కాటకాగ్ని కీలలు నలుగడలా బ్రహ్మాండంగా అలుముకుంటే హతాశులై, ఛిన్నాభిన్నమై, భరింపరాని బాధల బారిపడ్డ, యింకనూ పడుతూన్న నిర్భాగ్య కుటుంబాలు నేటికి ఎన్నని? విచ్ఛిన్నమై, చెదరి, మట్టి పాలైన, యింకనూ మట్టి పాలవుతూన్న అనాధ కుటుంబాలు ఎంత సంఖ్యని?

'చచ్చిపోతే బాగున్ను!' సదా అదే పలవరింపు!

జీవితంపై తగని విరక్తి, రోత, అసహ్యత, కలిగి, బాధలు భరించలేక నిరంతరమూ జీవిత అంత్యానికై మృత్యువును కోరుతూ క్షణమొకయుగంగ గడుపుతూన్నారు ఆ అనాధలు. అయితే మృత్యువు రావట మెలా???

'పాప్పోం, పాప్పోం——...' పెద్దగా అరుస్తూ శరవేగాన్న పరుగెత్తుతోంది మోటారులారీ. 'టంగ్ టంగ్, టంగ్ టంగ్——' గట్టిగా గంట కొట్టుతూ భూమిని దద్దరిల్లజేస్తూ, రంయ్, మని వస్తోంది ట్రాం కారు. 'నీ కెంతబలమో, నా కెంతబలమో, చూద్దామా!' బింకాలు పలుకుతూ ఉక్రోషంతో ఒకరిపైకొకరు ఊరకబోయే ఉద్దండ మల్లులుగా రేగిపోతున్నాయి ఆ బళ్లురెండూ. చివరకు కళ్లేలు తెగిన గుఱ్ఱాలై నిలుప బడక చూస్తున్నంత మాత్రంలో 'ఢాం' అనే పెనుశబ్దాన్ని కలిగించి ఒకదాని కొకటి ఢీకొన్నాయి. ఆ దెబ్బతో రెండూచితికి, పిండై, ఎగిరి, నేలమీదికి ఒరగ్గా అందరూ చుట్టూ ఆవరించారు ఫలితాన్ని చూడటానికి.

'దేవుడు ఏదిచేసినా మనమేలునకేనోయ్!' దీన్ని విశ్వసించే వాళ్లు యెందరో.

చితికి పిండై ఎగిరిపడ్డ ట్రాం కారు మొదటిపెట్టె ఫుట్‌పాత్‌పై జీవచ్ఛవంలా వున్న ఆ అనాధ జీవుల్ని చక్కగ యమలోకానికి తీసుకొనిపోయింది. వాళ్లతోపాటు ఆ కాలుని దగ్గఱకు వెళ్లే మరికొందరి సంగతి ఎలావున్నా యీ జీవులు మాత్రం శాంతి సౌధాన్ని చేరగలిగారు. వాళ్ల చిరకాలపువాంఛ సఫలమైపోయింది. అదే వారికి అనంత పథాలు చూరగొన్నట్టు కష్ట పరంపరలనుండి కడదేరి పోయినట్టు!

మధ్య సముద్రంలో మునిగిన యాత్రికునిలా ఛిన్నాభిన్నమైన కుటుంబంనుండి చెదరి పడరాని కష్టాలుపడుతూ, ఆశాజ్యోతిలేక అంధకారమయమైన జీవితాల్ని యీ లోకంలో గడపటం కంటే ఆ యమలోకానికి వెళ్లడం వుత్తమం కాదూ?

'చచ్చి పోతే బాగున్ను!'

పసికందు మొదలుకొని పెద్దవరకూ అదే పాట! దుర్భర దారిద్ర్య వ్యథనుండి, ఘోర కాటకాగ్ని కీలలనుండి, భూరివిపత్ పరంపరల సముదాయమునుండి, తప్పించుకొన గతిలేని, నిర్భాగ్యులైన ప్రతి భారతీయుని నాలుకపై నేడు నిరంతరమూ నాట్యమాడుతోంది యీ ప్రవచనం.

చచ్చిపోతే బాగున్ను!!!